ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 10.11.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర గీతం రచయిత డాక్టర్ అందెశ్రీ ఈరోజు ఉదయం మరణించారు. అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు ఈ సాయంత్రం నిర్వహిస్తారు.

2. రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థలకు మంత్రిగా మహ్మద్ అజహరుద్దీన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు.

3. రేపు జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలియజేశారు.

4. ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ చొరవ దేశ విభిన్న సాంస్కృతిక, వారసత్వ ఐక్యతకు ప్రతీక అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

**ANDE SRI**

ప్రముఖ కవి, రచయిత డాక్టర్ అందెశ్రీ ఈ ఉదయం కన్నుమూశారు. ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అందెశ్రీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రి నుంచి లాలాపేటలోని ఇంటికి తరలించారు. అనంతరం స్థానిక జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. ప్రజాకవి , ప్రకృతి కవిగా ఆయన సుప్రసిద్ధులు. ఆయన వయసు 64 సంవత్సరాలు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా'

మనిషన్న వాడు గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ 'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించింది. అందెశ్రీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సాయంత్రం అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంది.

**DESK**

**రేవంత్ సంతాపం**

డాక్టర్ అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

డెస్క్

**KISHAN REDDY:**

ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంతాపం తెలియజేశారు. లాలాపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియంలో డాక్టర్ అందె శ్రీ పార్థివదేహంపై పూలమాలలు వేసి కేంద్రమంత్రి నివాళులర్పించారు.

DESK

**సంతాపం**

మరోవైపు, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , జూపల్లి కృష్ణారావు , కొండా సురేఖ , వాకిటి

శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, వరంగల్ ఎంపీ కడియం కావ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వేర్వేరు ప్రకటనల్లో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

డెస్క్, పెద్దపల్లి, వరంగల్

**బాధ్యతలు**

రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ , పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ మంత్రిగా మహ్మద్ అజహరుద్దీన్ ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన చాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో సహా పలువురు మంత్రులు , ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

డెస్క్

**జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. 1,761 మంది పోలీసులు , కేంద్ర బలగాలు ఈ ఉప ఎన్నికకు విధులు నిర్వర్తిస్తున్నారు. 3 వేల మంది ఉద్యోగులు , ఈవీఎంలు, వీవీప్యాట్‌లతో సిద్ధంగా ఉన్నామని జిహెచ్ఎంసీ కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో పనిచేయనున్న 2 వేల 60 మంది పీఓ , ఏపీఓ, ఓపీలకు పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. ఈ రాత్రికి వారంతా ఎన్నికల సామగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రానికి చేరుకుంటారని కర్ణన్ తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పండగలో పాల్గొనాలని , ఈసారి పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు, ఓట్ల లెక్కింపు కేంద్రం అయిన యూసుఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియం వద్ద CISF దళాలు వెలుపల, లోపల బెటాలియన్ పోలీసులు, స్థానిక పోలీసులు మూడంచెల్లో భద్రత కల్పిస్తామని జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. ఎన్నిక రోజు హైదరాబాద్

జిల్లాకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

డెస్క్

**లోక్ అదాలత్**

ఈరోజు నుండి 15వ తేదీ వరకు ఆసిఫాబాద్ జిల్లాలో జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కోరారు. రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు , సివిల్ తగాదా కేసులు , ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంక్ & డ్రైవ్ కేసులు, మోటారు వాహన చట్టం ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు , బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

పిటిసి, ఆసిఫాబాద్

**ర్యాలీ**

ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈరోజు ప్రారంభమైంది. హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అగ్ని వీర్ రిక్రూట్మెంట్ ర్యాలీని ప్రారంభించారు. ఆర్మీ చెన్నై జోన్ , సికింద్రాబాద్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ సమన్వయంతో ఈ నెల 22వ తేదీ వరకు ఈ ఎంపిక ప్రక్రియ ను నిర్వహిస్తారు. ఈ ర్యాలీలో 33 జిల్లాల నుండి సుమారు 8 వేల మంది అభ్యర్థులు హాజరయ్యే అవకాశం ఉండడంతో ఒక్కో రోజు రెండు, మూడు జిల్లాల అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు. కాగా, ఈరోజు ఆదిలాబాద్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఎంపిక పరీక్షలు నిర్వహిస్తున్నారు.

పిటిసి, వరంగల్

**ఉపాధి హామీ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని , MGNREGS రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ముల్క అరుణ చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ...

బైట్ - అరుణ

పిటిసి, సిరిసిల్ల

**కలెక్టర్**

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని , రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు.

పిటిసి, సిరిసిల్ల

**GOVERNOR:**

తెలంగాణ రాజ్ భవన్ లో ఉత్తరాఖండ్ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవం నిన్న జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తరాఖండ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రభుత్వ 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్' చొరవతో ఈ కార్యక్రమం జరుగుతోందని, ఇది దేశ విభిన్న సాంస్కృతిక వారసత్వ ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ వారసత్వాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు.

DESK

**కేంద్రాలు**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి తెలిపారు. బెజ్జూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే వారికి అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**వాతావరణం**

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. చలి తీవ్రత పెరిగింది. ఈరోజు , రేపు కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

పీఎన్

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగింది. కార్తీకమాసంలో సోమవారం కావడంతో వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ముందుగా శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని భక్తులు లఘు దర్శనం చేసుకొని , అనంతరం భీమేశ్వరాలయంలో కోడెల మొక్కులు చెల్లించి అన్నపూజ, అభిషేకం పూజలు చేశారు.

PTC, సిరిసిల్ల

**హైదరాబాద్ మెట్రోపాలిటన్**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ కోకాపేట్ , మూసాపేట్ ప్రాంతాలలో ఉన్న ఖాళీ ప్లాట్ల ఈ-వేలానికి సంబంధించిన ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించింది. తాజా వేలంలో కోకాపేటలోని నియో పోలిస్ లో ఉన్న 6 ప్లాట్లు , గోల్డెన్ మైల్ లేఅవుట్‌లో ఉన్న ఒక ప్లాట్ ఉన్నాయి. అలాగే , మూసాపేట్ లో 2 ప్లాట్లు ఉన్నాయి. డెవలపర్లు, బిల్డర్లు, ఇన్వెస్టర్లు ఈ ప్రీ-బిడ్ సమావేశానికి హాజరై సమగ్ర సమాచారం పొందవచ్చని హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు.

పీఎన్